# కనకాభిషేకం

"సిత్తం! అదే తవకు మనవి సేస్తన్నానండి!"

"పారా, పలుగూ పట్టే సేతల పలకా, బలపం ఎట్టి కూకోబెట్టేరండి!"

"నీకు అబద్ధవండి! నాకు నిజవండి"

"మా వూర్ల ఎవురికీ అచ్చరం ముక్క పోల్తి తెల్దండి"

"మరి యీ పొద్దునువు పరీచ్చ సేయండి. సిన్నా పెద్దా, ఆడామొగా అందరూ అచ్చరాలు గడగడ సదివీగలరండి! సెకసెక రాసి సూపీగలరండి"

"ఆ పెగ్న మాది గాదండి! కుర్ర మేట్టరుదండీ! ఆరి తరిపీదండి"

"అవునండి! అరి బలివి నేకుంటే మావు మల్లీ బడిసదువుకి మొగ్గ సూపవండి! మొడ్డిసే వోరివండి!"

"ఎండాకాలం పొలం పనులు మాకు కుసింత వెసులుబాటు. దినాపు సందేల రాంమందిరం కాడ వూరి జనాలు సేరి కబుర్లాడతకూకుని అవుపడతారు"

"ఓ పొద్దు ఆ బావురెండు సేతల మూపున బేగులు విడుకుని గేమంల అడుగెట్టినారండి"

స్టూడెంట్ కుర్రాడి నాగ అగపడ్తన్నారండి! సినేమా ఈరో నాగున్నారండి! మడిసి ఏ వంతు జబరుగాదండి. అరిపిగున్నా సీమ్మిరపకాయండి- సురకత్తినాటోరండి"

"ఆరి దుక్కు మావందరం నివ్వెరబోయి సూసినావండి"

"సేతల బేగులు కిందెట్టి 'అందరికీ దండం' అన్నారండి"



"ఎవురు బాబూ తవరు? మందేవూరు? సుట్టరికాని కొచ్చినారేంటి? ఎవురింటికి?"

"నా పేరు రావనాదం, మేట్టరుజ్జోగం, పట్టనుండొస్తన్న వూర్ల వుండడానికి యిల్లు గావాల" సెప్పేరు.

"పట్టనం బాబువా? మేట్టరుజ్జోగవా! మరి మాగేమంల బడినేదు కదా మేట్టరెందుకూ!" కఱ్ఱి ఎంకటేసు యిగట వాడేడు.

ఆ బాబు ఏటనుకోనేదు నవ్వీసినారు. ఆ యిసయం నాకు ఎరికే! నాను బడిసూపమన్నా నేటి? నానుండే దానికి కుసింత సోటు సూపమన్నాను. అసిరినాయుడుగోరు దరమదాతలు ఆరికాడ కెల్తే తలదాసుకొను సోటీడతారని మాపట్టనంల సెవిత వొచ్చిన! ఆసిరినాయుడు..."

"నానే బాబు" అని అరిని అసిరినాయుడు ఆరింటికి తోలుకు ఎల్లేరు.

"మరోసిటంల అసిరినాయుడు ఆరెనక కుఱ్ఱమేట్టరు గోరు గోడకు కొట్టిన

బంతినాగ రాం మందిరం కాడకు తిరిగొచ్చేసినారు. వూర్ల అడ, మొగ, సిన్నా, పెద్దా జనాలురాంమందిరం కాడకు రావాలని అసిరినాయుడు కబురంపీసినాడు"

"అసిరినాయుడు వూర్లమోతుబరు. ఆరి మాటకు తిరుగునేదు. వూర్లజనాలు రాంమందిరం కాడ కొచ్చేసినారు. అందరినీ కూకోమని సెప్పి - "ఈ బావు రావనాదం మేట్టరుగోరు. పట్నం నుంచి వొచ్చినారు. యీరు సెప్పేదోటో నెమ్మిన యినండి మీకే బోదవుద్ది" అన్నారు.

"రావనాదం గోరు అందరికీ దండవని" నాను వూర్ల మీ అందరినీ సిన్నా, పెద్దా, అడ, మొగ - మల్లీ బడికి తోలుకెల్లి సదువు సెప్పడానికొచ్చినాను. సదువుకుంతే నాబవేటో, అచ్చరం ముక్కరా పోతే నట్టవేటో యిడమర్చి బోదసేసేరు"

"మీరు మీ యవసాయం పనులు, సేతిపనులు, కూలిపనులు దినావు పొద్దోయి సేసుకోండి. మీ సెయితీరుబాటు టయాంల ఓసిటం యిటుదుక్కు వొచ్చినారంతే మీకు అచ్చరాలు నేరిపి సదువు సెవతాను. ఇందాక నాను వూర్ల కాలెట్టగానే ఓ పెద్దాయన సక్కటి పెస్న ఏసేరు. వూర్ల బడినేదు కదా మరి మేట్టరెందుకు! సదువు సెప్పడానికి మేట్టరు సదువుకునే శిస్సులు గావాలి. అరు ఏడ కూకొని సదూకుంతే అదే బడి!"

"ఎనకటి దినాల్ల యీ బడులు నేవండి! ఏ సెట్టు కిందో, ఏ యింటి సూరు కిందో, సదువు సెప్పేవోరు. అంచాత వూర్లపెతీ యిల్లూ బడే! యీ పొద్దు యీసిటం నుండీ పెద్దోలందరికీ సదువు మొదలు సేద్దాం. ఏవంతారు" అన్నారు రావనాదంగోరు.

"సీ! సీ! యీ వొయసుల మాకు సదువేటి? మావు సదువుకొని ఉజ్జోగాలు సెయ్యాలా?" అని మొగోలందరూ అడ్డెట్టీబోనారు.

"మేట్టరు బాబు వొగ్గనేదండి! ఆరి పట్టు ఉడుం పట్టండి. ఆ మట్టున మేట్టరు గోరు ఆడోల్ల దుక్కు తిరిగి అమ్మా! మీవూర్ల మొగోల్లందరూ మాకు యీ వొయసుల సదువొద్దు అనీసినారు యిన్నారు గదా! మరి మీరేవంతారు.

"సదువుకోడానికి వొయసు అడ్డేటి? అదో సాకు! తవలాటోరు మాకాడ కొచ్చి పైసా కర్సు నేకుండా పలక, బలపం, పుత్తకాలు సప్లీసేసి మా తీరిక టయాంల సదువు సెవతావంతే సంబరపడాల! సాకులు సెప్పడవేటి? గాపోతే వూర్ల మొగోల్లకు సదువుకోను సిన్నతనం. యీ వొయసుల సదువు నామోసీ! అంచాత అరు సదువుకోసం

మల్లీ బడికి మీకాడికినారు. పూర్ల మా ఆడోల్లంపపం, పిల్లలు పట్రాం. మరి మొగోల్లు ఏటిసెయ్యాల! యింటికాడ కూకొని కూడుపంపి మాకెపతారు. ఏవంతారు" అనీసినారు.

"ఆడోల్లు అంత మాటన్నాక మొగొల్లకు పౌరుసం రాచేటండీ! కీలెరిగి వాతెట్టీసినారు గదండీ!"

"ఆ మట్న పూర్లజనాలు సిన్నా,పెద్దా, ఆడామొగామల్లీ బడికి సదువుకి ఎగబడ్డారండి! యిక కట్టవంతా రావనాదం గోరిదేనండి."

"ఆ బావుకు ఇసుగు యిరావం నేదండి. సక్కగ బోద సేసేరండి! పూర్లజనాలు పోటీ బడి అచ్చరాలురాయను, సదవను నేర్సీసుగున్నారండి. ఈ పొద్దుగేమంల సదువురానోడు నేడండి"

"ఓ పొద్దు రావనాదం మేట్టరు గోరు పూర్ల జనాలకి కబురంపెనాడండి. అందరినీ కూకోబెట్టి - "మన పెబుత్వం వోరు "అందరికీ సదువు", మల్లీ బడికి", "అచ్చర యిజయం", "వయోజన యిద్దె" అట్టాంటి పదకాలు సేసి నాలాటోరిని పెతీగేమం సదువు నేర్పమని అంపిత్తున్నారు. మరి మీ పూర్ల నానొచ్చిన పనైపోనాది. మీరంతా సక్కగ అచ్చరాలు సదవను, రాయను తొందరగా నేర్సీసుగున్నారు. అంచాత నన్ను యింకో ఊరు ఎల్లమని ఆర్డరేసినారు. నాను ఈ యాలే ఎల్లిపోతన్నాను" అన్నారు.

"సెప్పొద్దండీ! మాచెంతో దిగులెట్టీసుగున్నావండి! మా యాదస్తుగ రావనాదం మేట్టారికి సెరుకానుకియ్యాలని తీర్మానం సేసి ఊ॰ లాడతన్నావండి!"

"ఆ బాబు ఎట్టా పసిగట్టేసినారో నాను కట్నాలు కానుకలూ వొల్లను. నా కూటీ నాను సేసినాను! నాను కోరేదెంటే మీకు తీరిక టయాంల మీ సుట్టుపక్కల గేమాల్ల సదువు రానోరికి అచ్చరాలు సదవను, రాయను నేర్పండి. అదే మీరు నాకు సేసిన "కనకాభిసేకం" అంత సంతోసం. అట్టాగని మాటియ్యండి సాలు అనేసినారండి" "మా వంతా సిన్నోర బోనావండి!"

('ఆంధ్రప్రదేశ్', డిసెంబరు 2000) ✪